# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 162 | గురువారం, 24 ఏప్రిల్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




MHR TV
www.MHRtv.com


## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..

**ఆ జిల్లాలకు రెడ్ అలెర్ట్**

తెలంగాణలో నేడు,
రేపు భారీ ఉష్ణోగ్రతలు నమోదు..
ఉత్తర తెలంగాణలోని
9 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ..
అవసరం ఉంటేనే బయటకు
వెళ్లాలని ఐఎండీ సూచనలు



## మల్కాజిగిరిలో చెట్టు కింద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

చెట్టు కింద తాత్కాలిక క్యాంపు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే
శాశ్వత కార్యాలయం లేక నిరసనలో వినూత్నత
ప్రజల మధ్యే కూర్చొని సమస్యలు విన్న మర్రి రాజశేఖర్ రెడ్డి



# ఇది అమానవీయం

## ఉగ్రదాడిపై కేసీఆర్ దిగ్భ్రాంతి

పర్యాటకుల మరణం
పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి
టెర్రరిస్టుల దాడిని
తీవ్రంగా ఖండించిన కేసీఆర్
బాధిత కుటుంబీకులకు
ప్రగాఢ సానుభూతి
బాధిత కుటుంబాలను
ఆదుకోవాలన్న మాజీ సీఎం



**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

ఉగ్ర దాడుల్లో జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు ఆయన సంతాపం ప్రకటించారు. టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించారు. పలు ప్రాంతాల నుంచి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 28 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అన్నారు. ఈ మేరకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్రాన్ని కోరారు. జమ్మూకశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం

..మిగతా 2లో

## రాష్ట్రంలో టీపీసీసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన..

హైదరాబాద్ లో ముగిసిన పరిశీలకుల సమావేశం..
పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ లు
బ్రిటిష్ వాళ్ళతో కూడా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది..
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత ప్రచారం.. గ్రామస్థాయి నుంచే జరగాలి: మీనాక్షి నటరాజన్



## దేశ అభివృద్ధిని చూడలేక పాక్ దొంగ దెబ్బ

పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉంది: కిషన్ రెడ్డి
పాక్‌ను ఉగ్రదేశంగా ప్రకటించడం ఖాయం: లక్ష్మణ్
దాడికి పాల్పడ్డ వారికి మూల్యం తప్పదు: ఈటెల
నిన్నటి దాడి భారత్ ఐక్యత పై జరిగింది: కొండ



## సీఎం రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు..

**హైకోర్టులో పిటిషన్ దాఖలు**

- బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారా?
- రేవంత్ వ్యాఖ్యలపై న్యాయపోరాటం
- నాంపల్లి కోర్టులో విచారణకు బ్రేక్ వేయాలంటూ పిటిషన్

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెంలో బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పై చేసిన వ్యాఖ్యలపై, ఆయన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో రేవంత్ రెడ్డిపై

..మిగతా 2లో



## ఉగ్రదాడికి కారణం అదే..

- అసదుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణ!
- ఉగ్రవాద దాడికి నిఘా వైఫల్యమే కారణమన్న ఒవైసీ
- ఈ దాడిని ఊచకోతగా అభివర్ణించిన ఎంఐఎం చీఫ్
- ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడి
- ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



## జనతా గ్యారేజ్ లా బీఆర్ఎస్ మారింది..



బీఆర్ఎస్ రజతోత్సవ సభ
ఏర్పాట్లును పరిశీలించిన కేటీఆర్..
తెలంగాణ ప్రజల
గొంతుగా బీఆర్ఎస్ పేరు తెచ్చుకుంది..
కేసీఆర్ ను చూడడానికి ఆయన మాటలు
వినడానికి జనం సిద్ధమవుతున్నారు: కేటీఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాస్వరం):**

తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న

..మిగతా 2లో

## రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం



## హెలికాప్టర్లకు కోట్లు.. 'ఫీజు'లకు తూట్లు!

ఫీజు రీయింబర్స్‌మెంట్
చెల్లించని సర్కార్
కరెంటు బిల్లు
కట్టలేని స్థితిలో కాలేజీలు
ఆత్మహత్యల బాటలో యాజమాన్యాలు
అమ్మకానికి పలు విద్యాసంస్థలు
సర్కార్ వైఖరిపై రాకేశ్‌రెడ్డి ఫైర్



## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..

- **ఆ జిల్లాలకు రెడ్ అలెర్ట్**
- **తెలంగాణలో నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు నమోదు..**
- **ఉత్తర తెలంగాణలోని 9 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ..**
- **అవసరం ఉంటేనే బయటకువెళ్లాలని ఐఎండీ సూచనలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్రంలో నేడు, రేపు భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో రోజు రోజుకు ఎండల తీవ్రత భారీగా పెరుగుతుంది. ఇక, ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కోమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

అయితే, రెడ్ అలెర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలకు మినహా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసింది ఐఎండీ. పెరుగుతున్న రాత్రి పూట ఉష్ణోగ్రతలతో తీవ్ర ఉక్కపోత నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వడ గాల్పుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఇక, వడ దెబ్బ ప్రభావంతో మరణాలు మరింతగా పెరిగే ఛాన్స్ ఉంది అని హెచ్చరించారు. కాబట్టి అవసరం ఉంటేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు జారీ చేశారు.



# దేశ అభివృద్ధిని చూడలేక పాక్ దొంగ దెబ్బ

- **ఉగ్రవాద ఘటనపై బీజేపీ ఎంపీల రియాక్షన్..**
- **పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉంది: కిషన్ రెడ్డి**
- **పాక్‌ను ఉగ్రదేశంగా ప్రకటించడం ఖాయం: లక్ష్మణ్**
- **దాడికి పాల్పడ్డ వారికి మూల్యం తప్పదు: ఈటెల**
- **నిన్నటి దాడి భారత్ ఐక్యత పై జరిగింది: కొండ**

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

వర్గం పేరు అడిగి దాడి చేయడాన్ని సభ్య సమాజం ఖండిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉందని.. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్ లో పాకిస్థాన్ నిప్పులు పోస్తుందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన పాకిస్థాన్‌ను తీవ్రంగా విమర్శించారు. భారత్‌ను దెబ్బతీయాలని పాక్ చూస్తే అది ఆ దేశ పొరపాటే అన్నారు. ఈ దాడి సిగ్గుమాలిన చర్య అని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దోషులను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

మరోవైపు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశంపై స్పందించారు. "దేశ అభివృద్ధి చూడలేక పాక్ భారత్ ను దొంగ దొబ్బ తీసింది. కశ్మీర్ సంస్కృతిని కాపాడేందుకు మోడీ చేస్తోన్న ప్రయత్నం అడ్డుకునేందుకు కుట్ర చేసింది. పాక్ ఉగ్రవాద చర్యలకు మానుకోకపోతే.. ప్రపంచ దేశాలు పాక్‌ను ఉగ్రదేశంగా ప్రకటించడం ఖాయం. పాక్ లో ఉన్న ఉగ్రవాదులను ఏరివేయాలి. బాధిత కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటాం. ఘాతుకం జరిగినప్పుడు నిన్న నేను శ్రీనగర్‌లో ఉన్నాను. పాక్ దొంగ దెబ్బలు దేశ ప్రజలంతా ఖండించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

"బాధిత కుటుంబాలకు ప్రగడ సానుభూతి. దాడికి పాల్పడ్డ వారికి మూల్యం తప్పదు. పాక్ కుట్రలో బాగానే దాడి జరిగింది. హిందువుల అని అడిగి మరి దాడి చేయడం దుర్మార్గమైన చర్య. టెర్రరిజం ఎక్కడున్నా అంతం చేయాలి. ఇదొక్క పిరికి పంద చర్య" అని ఎంపీ ఈటెల రాజేందర్ ఫైర్ అయ్యారు. నిన్నటి దాడి భారత్ ఐక్యత పై జరిగిందని.. దీని పరిణామాలు చాలా సీరియస్ గా ఉంటాయని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఇజ్రాయెల్ టూరిస్ట్ పై హమాస్ జరిపిన దాడికి మూల్యం చెల్లించుకుంటుందని.. ఇదే విధమైన బుద్ధి భారత్ పాక్ కు చెప్పడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.



# జనతా గ్యారేజ్ లా బీఆర్ఎస్ మారింది..

మొదటిపేజి తరువాయి

పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు.

రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 3040 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.



# ఉగ్రదాడికి కారణం అదే..
## అసదుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణ!

- **ఉగ్రవాద దాడికి నిఘా వైఫల్యమే కారణమన్న ఒవైసీ**
- **ఈ దాడిని ఊచకోతగా అభివర్ణించిన ఎంఐఎం చీఫ్‌ఈ**
- **దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడి ప్రభుత్వం కఠిన చర్యలు**
- **తీసుకోవాలని డిమాండ్**

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడికి నిఘా వైఫల్యమే కారణమని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఈ దాడిని ఊచకోతగా ఆయన అభివర్ణించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. ఇది ఉరి ప్రాంతం, పుల్వామా సంఘటనల కంటే ప్రమాదకరమైందని, బాధాకరమైందన్నారు. ఈ సంఘటనపై నరేంద్ర మోడీ ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరించాని డిమాండ్ చేశారు.

"పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మేము ఆశిస్తున్నాం. మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. ఈ ఘటనకు నిఘా వైఫల్యమే కారణం" అని ఒవైసీ హైదరాబాద్‌లో విలేకరులతో అన్నారు. ఈ ఉగ్రవాదులందరికీ ప్రభుత్వం గుణపాఠం నేర్పుతుందని, బాధిత కుటుంబాలకు వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిపై ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిన్న కూడా స్పందించారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చి అమాయకులను చంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. టూరిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్రానికి సూచించారు. కాగా, మంగళవారం అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని అటాక్ చేశారు. ఈ ఘటనలో 28 మంది మరణించినట్లు సమాచారం.



# ఇది అమానవీయం

మొదటిపేజి తరువాయి

కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శోకతప్తులైన వారి కుటుంబీకులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కాగా.. జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు పేట్రేగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం సమీప బైసరన్ లోయలోని పర్యాటకులను సాయుధ ముష్కరులు చుట్టుముట్టి కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. ఈ ఘటనలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు..

మొదటిపేజి తరువాయి

పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో, బీజేపీ అధికారం చేపట్టినప్పుడు రిజర్వేషన్లను తొలగిస్తామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆధారంగా, పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టుకు ఆడియో, వీడియో క్లిప్స్ సమర్పించారు.

ఈ కేసులో విచారణ చేపట్టిన కోర్టు, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన తర్వాత, ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి కోర్టులో కొనసాగుతుంది. అయితే, ఈ కేసును కొట్టివేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌లో, నాంపల్లి కోర్టులో విచారణను ప్రారంభించకుండా, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే విచారణలో హాజరుకు మినహాయింపును కోరారు. ఈ పిటిషన్ రేపు హైకోర్టులో విచారణకు రానుంది.

## ఆ అన్నదాతల సంకల్పానికి
# నా సలాం : కేటీఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా "బండెనక బండి కట్టి" తెలంగాణ ఇంటి పార్టీ పండుగకు బయలుదేరిన అన్నదాతల సంకల్పానికి నా సలాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నాయకత్వంలో.. సూర్యాపేట రైతులు చూపించిన ఈ చైతన్యం.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకం అని కేటీఆర్ అన్నారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీ రామ రక్ష అని మీ ఆశయం ఎలుగెత్తి చాటుతోంది. గులాబీ జెండాను గుండెల నిండా నింపుకున్న మీరే బీఆర్ఎస్‌కు కొండంత గుండె ధైర్యం. కాంగ్రెస్ పాలనలో దగాపడ్డ లక్షలాది మంది రైతన్నలే.. రేపు రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పే రథసారథులు అని కేటీఆర్ పేర్కొన్నారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.



## రాష్ట్రంలో టీపీసీసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన..

- **హైదరాబాద్ లో ముగిసిన పరిశీలకుల సమావేశం.**
- **పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ లు**
- **బ్రిటిష్ వాళ్ళతో కూడా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది..**
- **కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత ప్రచారం..**
- **గ్రామస్థాయి నుంచే జరగాలి: మీనాక్షి నటరాజన్**

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**



హైదరాబాద్ లో పరిశీలకుల సమావేశం ముగిసింది. జిల్లాకు ఇద్దరు పరిశీలకుల కేటాయించారు.మండల అధ్యక్షుల ఎంపికకు ఐదుగురి పేర్లు.. బ్లాకు కాంగ్రెస్ కి ముగ్గురు పేర్లు పీసీసీకి ఇవ్వాలి.. 70 మంది పరిశీలకులకు ఆహ్వానం పంపించాలని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపింది. ఈ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వాళ్ళను పరిశీలకులుగా పీసీసీ తొలగించింది. మీటింగ్ కి రాని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ఐదుగురు నేతలు.. పరిశీలకుల నుంచి వీళ్ళను తొలగించాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేసింది. ఇక, 2017 నుంచి పార్టీలో ఉన్న వాళ్ళనే కమిటీలో ఉండాలని తెలిపింది.అలాగే,మహిళల ప్రాతినిధ్యం పెంచుకోవాలి.. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది.

ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బ్రిటిష్ వాళ్ళతో కూడా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది.. కాంగ్రెస్ పార్టీ విస్తృత భావజాలం ఉన్న పార్టీ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల ఘణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# హెలికాప్టర్లకు కోట్లు..
# 'ఫీజు'లకు తూట్లు!

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించని సర్కార్**
- **కరెంటు బిల్లు కట్టలేని స్థితిలో కాలేజీలు**
- **ఆత్మహత్యల బాటలో యాజమాన్యాలు**
- **అమ్మకానికి పలు విద్యాసంస్థలు**
- **సర్కార్ వైఖరిపై రాకేశ్‌రెడ్డి ఫైర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**



కేవలం 100 కిలోమీటర్ల దూరానికే హెలికాప్టర్లు వినియోగిస్తూ కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్న మంత్రులు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపునకు తూట్లు పొడుస్తున్నారని బీఆర్ఎస్ నేత ఏ రాకేశ్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తన ఢిల్లీ టూర్ కోసం రూ.300 కోట్లు ఖర్చు పెట్టారని, ఆ వృథా ఖర్చును తగ్గించుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీరిస్తే విద్యార్థులకు, కాలేజీల యాజమాన్యాల అవస్థలు తప్పేవి కదా అని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల కాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోతే కళాశాలల యాజమాన్యాలకు ఆత్మహత్యలే శరణ్యమని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే 'కాలేజీ ఫర్ సేల్' అని పలు విద్యాసంస్థల వద్ద బోర్డులు వేలాడుతున్నాయని తెలిపారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో డిగ్రీ పరీక్షలను వాయిదా వేసే పరిస్థితులు దాపురించాయని మండిపడ్డారు. యాజమాన్యాల చేతిలో డబ్బులేక, సకాలంలో బిల్లులు చెల్లించలేదని విద్యుత్తు, మున్సిపల్ వాటర్ ఇతర సరఫరాలను తొలగిస్తున్నారని తెలిపారు. సిబ్బంది జీతాలు ఇవ్వలేని దుర్భర పరిస్థితులు దాపురించాయని తెలిపారు.

**ఫీజులు చెల్లిస్తారా? బంద్ పెడతారా?**

రాష్ట్రంలో ఇప్పటికే రైతుబంద్ పథకాన్ని బంద్ పెట్టారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా బంద్ పెడతారా? కొనసాగిస్తారా? అనే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, స్కిల్డ్ యూనివర్సిటీల గురించి తరచూ మాట్లాడటం విడ్డూరమని పేర్కొన్నారు. వెంటనే ఫీజు బకాయిలు చెల్లించి, కాలేజీలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్కాజిగిరిలో చెట్టు కింద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

- **చెట్టు కింద తాత్కాలిక క్యాంపు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే**
- **శాశ్వత కార్యాలయం లేక నిరసనలో వినూత్నత**
- **ప్రజల మధ్యే కూర్చొని సమస్యలు విన్న మర్రి రాజశేఖర్ రెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**



మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేకపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి వినూత్నంగా నిరసన తెలిపారు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ఉన్న చెట్టు కింద కూర్చొని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, అధికారుల వద్ద విజ్ఞప్తులు చేసినా ఎలాంటి స్పందన లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో చివరికి చెట్టు కిందే తాత్కాలికంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు స్వయంగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తమ బాధలు చెప్పుకునేందుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక సందిగ్ధంలో ఉన్న మల్కాజిగిరి ప్రజలకు ఇది కొంత ఊరట కలిగించిన విషయమైంది. ప్రభుత్వం తక్షణమే మల్కాజిగిరి నియోజకవర్గానికి శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బంగ్లాదేశ్ యువకుడికి నార్సింగి మున్సిపల్ లో బర్త్ సర్టిఫికెట్.. అదెలా సాధ్యం




**గండిపేట్ ఏప్రిల్ 22(ప్రజాస్వరం):**బంగ్లాదేశ్ యువకుడికి బర్త్ సర్టిఫికెట్ జారీ చేసిన సంఘటన నార్సింగి మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. ఈ మధ్యకాలంలో కాసులకు కక్కుర్తి పడి విదేశీయులను కూడా భారతీయులుగా చాలా ఈజీగా మార్చేస్తున్నారు. లంచం తీసుకుని స్థానికులుగా బర్త్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. పై అధికారుల కళ్లుగప్పి కంప్యూటర్ ఆపరేటర్లు గుట్టు చప్పుడు కాకుండా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ఈ ఘటన నార్సింగి మున్సిపల్ లో వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ లో బర్త్ సర్టిఫికెట్ దందా నడుస్తుందని వచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన ఓ యువకుడికి నార్సింగి మున్సిపాలిటీ నుంచి బర్త్ సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో టాస్క్ ఫోర్స్ అధికారులు రంగంలోకి దిగారు. నార్సింగి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సుధీర్ తో పాటు బంగ్లాదేశ్ యువకుడిని కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో సుధీర్ అనే వ్యక్తి ఆరేళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. అంతకు ముందు జీహెచ్ఎంసీ కార్యాలయంలో పని చేశాడు. సుధీర్ కు అనుభవం దృష్ట్యా అధికారులు అతడికి జనన, మరణ ధ్రువీకరణ జారీ చేసే బాధ్యతలను అప్పగించారు. దీన్ని అనుకూలంగా మార్చుకున్న సుధీర్ ఈ క్రమంలో నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా దందా నడిపిస్తున్నాడు. అలానే బంగ్లాదేశ్ యువకుడిని నార్సింగిలో జన్మించిన వ్యక్తిగా జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశాడు. దాదాపు రెండేళ్ల క్రితం ఈ పత్రం తీసుకున్న బంగ్లాదేశ్ యువకుడు. ఇటీవల పాస్పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. పోలీసుల వెరిఫికేషన్ లో ఇతడు స్థానికుడు కాదని తెలిసింది. దీంతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు సుధీర్ తో పాటు సదరు బంగ్లాదేశ్ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో ఇంకా ఎవరెవరు ఉన్నారు అనేదాని పై ఆరా తీస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న సుధీర్ రెండు సంవత్సరాల క్రితం ఒకరికి అప్పటి కమిషనర్ సత్యబాబు డిజిటల్ సంతకంతో జనన ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్టు తెలిసింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

- దళారులను నమ్మి రైతు సోదరులు మోసపోవద్దు
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం



**జమ్మికుంట,ఏప్రిల్ 23 (ప్రజాస్వరం):**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు ఆరు కాలం పండించిన పంటలను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రంలో మంచిగా ఆరబెట్టి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల వ్యవధిలోనే రైతు సోదరులు పడుతున్న ఇబందిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బీసీరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన మరుసటి నుండి కొత్త లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు సన్నపు వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఉచిత విద్యుత్తు పాటు ఏకకాలంలో ఎరువులు సబ్సిడీ పరదాలు అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు సోదరులకు ఏమన్నా ఇబ్బందులు బార్దాను లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సి సి మ్యాకమల్ల రాజమౌళి కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంగ అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి తొర్నె సంతోష్ మర్రి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి మడిపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు తంగేళ్ల పరుశురాములు సీఏలు బొనగాని ప్రియాంక పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రముకలను హతం చేయాలి

**నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి**

**నాంపల్లి,ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**జమ్ము కాశ్మీర్ లోని పహాల్గం లో నిన్న సైన్యం దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు, విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసి 28 మంది పర్యాటకులను,పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులు,అత్యంత క్రూరంగా దుర్మార్గంగా అంతమొందించినారని, ఉగ్రవాదులను కూడా భారత సైనికులు కాల్చి చంపి,భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకొని ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలిగించాలని,కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రముకల మీద సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసి ఉగ్రవాదులను హతమరచాలి,మన దేశంలో ఉండి దేశ విద్రోహ శక్తులకు సహాయం చేస్తున్న దేశ ద్రోహులను ఏరిపారేయలి అని నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి అన్నారు.



## రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి..

- రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి..
- దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి.యం

**ఖమ్మం,ఏప్రిల్ 23(ప్రజాస్వరం);**దంసలాపురం దగ్గర గేట్ నెంబర్ 106 అండర్ బ్రిడ్జి నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటం వలన స్థానిక రైతులు పరిసర గ్రామ ప్రజలు ఇబ్బంది పడటం ప్రత్యక్షంగా చూసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఈరోజు జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే వారిని కలిసి వినతిపత్రం సమర్పించి త్వరిత గతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం నిర్మించాలని కోరడం జరిగింది. స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ సంబంధిత చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభంచవలసిందిగా ఆదేశించారు.అదేవిధంగా ఇంతకముందు ప్రతిపాదించిన డోర్నకల్ మిర్యాలగూడెం, డోర్నకల్గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి డోర్నకల్వెన్నారం మరిపెడ మోతే ద్వారా వెళ్ళటానికి ఇంతకు ముందు ప్రతిపాదించిన పనులు పై చర్చించారు అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్దరించాలని ఖమ్మం,బోనకల్,ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.






## పెళ్లిరోజు సందర్భంగా బొమ్మల గుడి శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**జమ్మికుంట,ఏప్రిల్ 23 (ప్రజాస్వరం):**జమ్మికుంట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకుడు హిందూ ధర్మ పరిరక్షకుడు సమాజ సేవలో ముందు ఉంటూ నిరంతరం ప్రజల పక్షం ఉండే నాయకుడు పొన్నగంటి రవికుమార్,పీజేఆర్.ఈరోజు పెళ్లిరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణం శివాలయంలో కరీంనగర్ వెలిశాలలో వృద్ధుల అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి మీ సేవలో నేను ఎప్పటికీ ఉండాలని ఆశీర్వదించాలని అదేవిధంగా ఇప్పటికీ సమాజ సేవలో ఉండాలని కోరుకున్నటు వంటి మహనీయుడు పొన్నగంటి రవికుమార్ అని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్,ఉడుగుల మహేందర్,ఆకుల పోశయ్య, బొజ్జ శరత్ కుమార్,సిరియాల విజయ్, సిరిపురం రమేష్, పొన్నగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిపై ఆలూర్ ల కొవ్వొత్తుల ర్యాలీ

**నిజామాబాద్,ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**జమ్మూ కశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ బుధవారం ఆలూర్ మండలం కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కోవతుల ర్యాలీ నిర్వహించారు.ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిజం వారికి నివాళులు అర్పిస్తూ ,ఉగ్రవాదాన్ని ఖండించే నినాదాలతో కొవ్వొత్తుల ర్యాలీ జరిపారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సూర శ్రీకాంత్ మాట్లాడుతూ సమాఖ్య నాయకులు, దేశ భద్రతను కాపాడుతున్న జవాన్ల పట్ల ఒకరికొకరం ఐక్యంగా నిలవాల్సిన అవసరముందని అన్నారు.ఉగ్రవాదాడులతో అంతకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాడిశెరం మల్లయ్య,హరీష్, మనీష్,సురేష్ గౌడ్,గంగాధర్, సుభాష్,మల్లేష్,బీజేపీ నాయకులు తదితరులు పాలుగోన్నారు.






## సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు

**నారాయణపురం,ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**నిన్న కాశ్మీర్ లోయలోని పెహల్గాంలో విహారయాత్రకు వెళ్లిన భారతీయ హిందువులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అతి కిరాతకంగా కాల్చి చంపిన సంఘటనకు నిరసనగా ఈరోజు బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పాకిస్తాన్ జాతీయ జెండాను తగలబెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారు మాట్లాడుతూ నిన్న కాశ్మీర్ లోయలోని పహల్గాం పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు అక్కడికి వెళ్లిన పర్యాటకులను మీరు హిందువా ముస్లిమా అని అడిగి పాయింట్లు విప్పదీసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత కేవలం హిందువులనే చంపడం చాలా దారుణమైన చర్య అని దీనిని ఖండిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా హిందువులందరూ ఏకం కావాలని,ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వివిధ రాజకీయ పార్టీల కుహనా లౌకికవాదుల మాయలో పడొద్దని ఏదో ఒక రోజు ఆ ఉగ్రవాదం దేశమంతా పాకి మన ప్రాంతానికి కూడా వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తీవ్రవాదులకు వ్యతిరేకంగా హిందూ ధర్మ రక్షణ కోసం దేశం కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీని భారత దేశంలోని హిందువులంతా ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చనగోని దేవేందర్ యాదవ్,భాస్కర్, నరసింహ,వంగరి రఘు జక్కర్తి బిక్షం బండమీది కిరణ్ గూడూరు ఇంద్రసేనా రెడ్డి ఉస్కాగుల గిరిబాబు గౌడ్ సుర్వి వెంకటేష్ గౌడ్ బద్దం యాదయ్య గౌడ్ గూడూరు మంజునాథరెడ్డి నర్రి నరసింహ జక్కర్తి నరసింహ నెల్లికంటి శ్రీశైలం వెలిజాల శీను గుండ మల్లేష్ యాదవ్ పందుల వెంకటేష్ గౌడ్ వీరమల్ల జంగయ్య గౌడ్ చిలువేరు వెంకటేష్ నెల్లికంటి నరసింహ బద్దం కిరణ్ ఈశ్వరయ్య పాలకూర లింగస్వామి నీళ్ల సురేష్ చింతల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ లో ఎస్ ఆర్ విద్యార్థుల ప్రభంజనం.

**నర్సంపేట,ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**ఇంటర్మీడియట్ ఒకేషనల్ పరీక్ష ఫలితాలలో నర్సంపేట లోని ఎస్సార్ ఒకేషనల్ విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయి స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎం పి హెచ్ డబ్ల్యు 2nd yr నూనావత్ అనూష 972, భుక్య శైలు 957,అజ్మీరా అంజలి 949,గుగులోతు బిందు 935,ఎం ఎల్ టి మండల ప్రవళిక 864 ఎం 1st ఇయర్ ఎల్ టి గ్రూప్ లో గోనెల బ్రాహ్మణి 483, ఈ టీ గ్రూప్ లింగాల వైష్ణవి 482 , పొన్నం హాసిని 467, ఎం ఎల్ టి జరుపుల తిరుపతి 461 ఎం పి హెచ్ డబ్ల్యు గిరికత్తుల వర్షిని 469, ఎక్కాల బన్నీ 458, మూనావత్ సంగీత ఈ టీ గ్రూప్ 455, మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ తెలిపారు సాధించి న విద్యార్థులను లెక్చరర్స్ ను కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపల్ అజ్మీర సూరయ్య, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, నునావత్ రమేష్, జాట్ సునీత, ధరావత్ దేవ్ సింగ్, వరంగంటి సందీప్, వి శ్వేత బానోత్ వెంకన్న, లయన్ ప్రవీణ్ , శతారాశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకలో పాల్గొన్న నాంపల్లి రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

**నాంపల్లి,ఏప్రిల్ 23 న్యూస్(ప్రజాస్వరం):**నాంపల్లి మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ఈరోజు నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన ఉగ్గపల్లి వెంకటయ్య అండాలు గారి కుమారుడు నరేష్ అశ్వినీ ల వివాహానికి మరియు శర్భపురం గ్రామానికి చెందిన పగిల యాదమ్మ నరసింహల కుమార్తె అంజలి మహేష్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## చిట్టెంపాడు రోడ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సిపిఐ(ఎం) నాయకులు

**నాంపల్లి,ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**చిట్టెంపాడు రోడ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ(ఎం) నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ఇప్పటివరకు సన్న వడ్లకు మ్యాచర్ వచ్చినా కూడా ఒక్క బస్తా కూడా కాంటకు వేయకపోవడం ఆందోళన కరమని అన్నారు. నిర్వాహకుల్ని అడగగా పీఏ పల్లి మండలం శ్రీ చెన్నకేశవ సరస్వతి ఫార్బైల్డ్ రైస్ ఇండస్ట్రీస్ సంబంధించిన రైస్ మిల్ అలర్ట్ చేసినట్టు చెబుతున్నారు.రైస్ మిల్లర్స్ లారీ డ్రైవర్లతో ఓనర్లతో మాట్లాడుతూ ధాన్యాన్ని తీసుకురావద్దు అని చెబుతున్నారని అంటున్నారు. జిల్లా అధికార యంత్రాంగం రైస్ మిల్లర్లతో మాట్లాడి సమస్యని పరిష్కరించాలి అని అన్నారు 16 రోజులు కావస్తున్న ధాన్యం ఒక్క బస్తా కూడా ఎత్తకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు అని మండిపడ్డారు.ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను తెచ్చి ఎర్రటి ఎండ లో ఉండటం ఇబ్బందిగా ఉందని మ్యాచింగ్ వచ్చిన తీసుకపోలేని స్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు గాలి దుమారాలకు వచ్చే ప్రమాదం ఉంది అని ఆందోళన చెందుతున్నారు. దొడ్డు వడ్లను తరలిస్తున్నారు తప్ప సన్నాలను ఎందుకు తరలించలేదని ఆయన అన్నారు బోనస్ ఇస్తున్నామన్న పేరు తో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తక్షణమే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. అధికారులు పర్యవేక్షణ చేసి మండల తాసిల్దార్ తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని మండల అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వట్టికోటి కొండయ్య,ఏకుల ముత్యాలు,జక్కల జంగమ్మ, నాయిని శేఖర్ రెడ్డి,బోడ్డు నరసింహ, నారపాక నరసింహ, బూడిద వెంకటయ్య,బుష్పాక నరసింహ,ఎదుళ్ళ పర్వతమ్మ పాల్గొన్నారు.



## ఆదరణ సేవ ఫౌండేషన్ లొ జ్ఞాపకార్థం సందర్భంగా అన్నదానం

**ఖమ్మం,ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కీర్తిశేషులు కర్రీ శ్రీనివాస్ రావు జ్ఞాపకార్థం సందర్భంగా వారికి సతీమణి రాజ్యలక్ష్మి గారు వారి కుమార్తె లావణ్య కుమారుడు కర్రీ తిరుమలేశ్వర్రావు సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన తిరుమలేశ్ రావు కి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు శ్రీనివాసరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.





# అంబేడ్కర్ మ్యూజియం ఏర్పాటుపై ఉన్నతస్థాయి కమిటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** ఎన్టీఆర్ గార్డెన్ పక్కన ఏర్పాటు చేసిన 125అడుగుల అంబేడ్కర్ విగ్రహంతోపాటు మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. కాని ఈ మ్యూజియాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేలేకపోయారు. అయితే ఈ మ్యూజియం ఎలా ఉండాలని? ఏలాంటి థీమ్స్ తో ఏర్పాటు చేయాలి? అనేవాటిని నిర్ణయించడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్ నేతృత్వంలోని కమిటీలో హెచ్ఎండీఏ కమిషనర్, ఎస్సీ డవలప్ మెంట్ శాఖ కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్, ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజినీర్, కల్చరల్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ సభ్యులుగా ఉన్నారు.

కమిటీతో సమావేశం తర్వాతనే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ మ్యూజియం, మెమోరియల్ లైబ్రరీ నిర్వహణను ప్రయివేటు కన్సల్టెన్సీకి ఇవ్వడానికి హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. మ్యూజియం, మెమోరియల్ లైబ్రరీ ట్రాన్సక్షన్ అడ్వైజరీ, క్యూరేషన్, ప్రాజెక్టు మేనేజ్ మెంట్ సర్వీసెస్ పేరు కన్సల్టెన్సి కోసం హెచ్ఎండీఏ రెక్వెస్ట్ ఫర్ ప్రపోజల్(ఆర్ఎఫ్పీ) కోరింది. అయితే త్వరలోనే హెచ్ఎండీఏ ఏజెన్సీని ఫైనల్ చేయనుంది. ఉన్నతస్థాయి కమిటీతో ఏజెన్సీ ప్రతినిధులు, హెచ్ఎండీఏ అధికారులు సమావేశమైన తర్వాతనే మ్యూజియానికి సంబంధించిన పనులు ప్రారంభంకానున్నాయి. గత ప్రభుత్వం ఎన్టీఆర్ గార్డెన్ పక్కనే ఉన్న స్థలంలో 125అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. కానీ అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, ఇతర అంశాలతో మ్యూజియం ఏర్పాటు చేయనున్నారు. కమిటీతో సమావేశమైన తర్వాతనే మ్యూజియానికి సంబంధించిన పూర్తి స్థాయి డీపీఆర్ తయారుచేయనున్నారు.

# మదీనగూడలో బయటపడ్డ నకిలీ డాక్టర్.. పెద్ద ఆస్పత్రిలో పిల్లలకు వైద్యం




శేరిలింగంపల్లి ఏప్రిల్ 23(ప్రజాస్వరం):వైద్యో నారాయణ హరి అంటారు పెద్దలు. వైద్యుడు దేవుడితో సమానం అని దానర్థం. కానీ వైద్య వృత్తిని కూడా అవహేళన చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు కొందరు ప్రభుద్దులు. ఇన్నాళ్లు నకిలీ వస్తువులు, మందులను మాత్రమే చూసాం కానీ తాజాగా నకిలీ వైద్యులు కూడా పుట్టుకు వస్తున్నారు. ఎంబీబీఎస్ చదివినట్టు బిల్డప్ ఇవ్వడమే కాదు ఏకంగా తెల్ల కోటు వేసుకుని వైద్యం చేస్తున్నారు. అది ఓ పేరున్న ఆస్పత్రిలో చిన్న పిల్లల డాక్టర్ గా అవతారం ఎత్తి వైద్యం చేస్తున్న ఓ నకిలీ డాక్టర్ ఆటకట్టించారు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదినగూడ అంకుర ఆస్పత్రిలో చోటుచేసుకుంది.

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మదీనగూడాలోని అంకుర ఆస్పత్రిలో గత నెలలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మదినగూడ అంకుర ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల సర్టిఫికెట్స్ పరిశీలించారు. అయితే పిడియాట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న కలపాల భరత్ కుమార్ వ్యక్తి డాక్టర్ సర్టిఫికేట్లు నకిలీవని, ఆయన అర్హత లేకున్నా చిన్న పిల్లలకు వైద్యం చేస్తున్నాడని గుర్తించారు. భరత్ కుమార్ ఎంబీబీఎస్ అర్హత సాధించకుండానే విదేశీ వైద్య గ్రాడ్యుయేట్ పరీక్ష రాసి, తెలంగాణ వైద్య మండలి నుంచి రిజిస్ట్రేషన్ లేకుండానే ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ అని చెప్పుకుంటున్నాడని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారుల దృష్టికి వచ్చింది. అంకుర ఆస్పత్రిలో పీడియాట్రిక్ విభాగంలో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ (డీఎంఓ) గా పనిచేస్తున్నారు. అయితే ఆయన విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లకు అవసరమైన తప్పనిసరి పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదు, అలాగే తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) లో నమోదు చేసుకోలేదు. అయినప్పటికీ, ఆయన వైద్యం చేస్తున్నట్లు తేలింది.

భరత్ కుమార్ నకిలీ సర్టిఫికెట్స్‌తో అంకుర ఆస్పత్రిలో జాయిన్ అయినట్లు వెల్లడైంది. ఈ నకిలీ వైద్యుడు, డాక్టర్ భైరం భరత్ కుమార్ అనే అసలైన వ్యక్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్ వాడుతున్నాడని, చివరికి తన తండ్రి పేరు సైతం నకిలీ అని తేలింది. భరత్ కుమార్ నకిలీ సర్టిఫికెట్స్ లో 2016 నుండి 2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉందని, కానీ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రకారం 5 ఏళ్లకు మాత్రమే చెల్లుబాటు అయ్యే కాలం ఉంటుందని. దాన్ని పూర్తిగా విస్మరించిన అంకుర ఆసుపత్రి యాజమాన్యం ఎటువంటి సర్టిఫికెట్స్ చెక్ చేయకుండా విధుల్లోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే కంపాల భరత్ కుమార్ వినియోగిస్తున్న రిజిస్ట్రేషన్ నెంబర్ భైరం భరత్ కుమార్‌ది అని మెడికల్ కౌన్సిల్ అధికారులు గుర్తించారు. అయితే వీరిద్దరి మధ్య స్నేహం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంకుర హాస్పిటల్ లో పని చేస్తున్న అందరి డాక్టర్ల డేటా చెక్ చేసే పనిలో పడ్డారు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు. కలపాల భరత్ కుమార్ ఎప్పుడు జాయిన్ అయ్యాడు. ఎన్ని రోజులు విధులు నిర్వహించారు. ఆయనకు ఇచ్చిన జీతం ఎంత. అయన చేసిన ట్రీట్మెంట్ లో ఎటువంటి ఫిర్యాదులు వచ్చాయి. ఏంటి అనేదానిపై మెడికల్ కౌన్సిల్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అంకుర ఆస్పత్రిలో ఫేక్ పిడియాట్రిక్ డాక్టర్ భాగోతం పై మియాపూర్ పోలీసులకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఫిర్యాదు చేయగా కంపాల భరత్ కుమార్ పై పోలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 423/2025 నమోదు చేసి సెక్షన్ 319(2), 318(4), 338,336 (3), 34(2), బీఎన్ ఎఎస్, 22 టీఎంపీఆర్, 34 రెడ్ విత్ డబ్ల్యూ 54 ఎన్ఎంసీఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆయితే నకిలీ డాక్టర్ కంపాల భరత్ కుమార్ మాత్రం తానే మోసపోయానని అధికారుల విచారణలో చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మీనాక్షి నటరాజన్‌తో.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భేటీ!

**మునుగోడు ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బుధవారం గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. నాతో పాటు పార్లమెంట్ లో ఎంపీ గా కలిసి పనిచేసిన వ్యక్తి అని..ఇంచార్జిగా వచ్చిన తరువాత మొదటి సారి కలిశానని తెలిపారు. జిల్లాల వారీగా ఇంచార్జిలు, పార్టీ నిర్మాణంపై చర్చ జరిగిందన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. నన్ను కూడా యాక్టీవ్ రోల్ ప్లే చేయాలనీ కోరారని రాజగోపాల్ రెడ్డి చెప్పారు. మంత్రి పదవి విషయంలో జానారెడ్డిపై చేసిన విమర్శలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై రాజగోపాల్ రెడ్డి స్పందించారు. జానారెడ్డి అంటే నాకు గౌరవమని..మా పార్టీ సీనియర్ నేత అని పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణకు సంబంధించి రంగారెడ్డి జిల్లా ప్రాతినిధ్యంపై జానారెడ్డి రాసిన లెటర్ పై నేను ఒక సభలో మాట్లాడింది నిజమేనన్నారు. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయమని, నేను అందుబాటులో లేకనే సీఎల్పీ సమావేశానికి రాలేదని రాజగోపాల్ రెడ్డి తెలిపారు.



# ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపేశాం






- భూ భారతి చట్టం అమలు చారిత్రాత్మకం
- ధరణిలో వచ్చిన అనేక సమస్యలకు తక్షణ పరిష్కారం
- ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 22( ప్రజాస్వరం):** గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి చట్టం అనేక భూ సమస్యలు తీసుకొచ్చిందని, అందుకు పరిష్కారం మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి ధరణిని బంగాళాఖాతంలో పడేషామని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి రైతుల వేదిక., శ్రీరంగాపూర్ మండలంలోని కామన్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అప్పటి పి.సి.సి. అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ధరణి వల్ల రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూసి ఎన్నికల్లో గెలిపిస్తే మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పడేస్తామని చెప్పడంతో రాష్ట్ర ప్రజలు తమ ఓటు వేసి గెలిపించారని, అందుకు అనుగుణంగా 14 నెలల్లో ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ అన్నారు. గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసిందన్నారు. ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదన్నారు. దాదాపు 9.5 లక్షల సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని స్పష్టం చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందనీ తెలియజేశారు. భూభారతి చట్టం ప్రకారం సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు. భూసమస్యల పరిష్కారానికి గతంలో డబ్బులు కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు. భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పై నిందలు మోపి వి.ఆర్. ఒ వ్యవస్థను రద్దు చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వఅధికారులనుగుండెల్లోపెట్టుకొనిసమస్యలుపరిష్కరించుకోవాల్సినఅవసరంఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రూ. 2.00 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పేదలు అందరికీ సన్న బియ్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో 3.10 కోట్ల మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి వనపర్తి జిల్లాలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం గురించి జిల్లా కలెక్టర్ ఆదర్శ ఆరబీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడి ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, శ్రీరంగాపూర్ తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవీందర్ , మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# బొట్టు ఉందని చంపేశారు..

**భర్తతో హనీమూన్‌కు వచ్చిన భార్య అరణ్య రోదన.**

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** జమ్ము కశ్మీర్ లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. ముఖ్యంగా అనంత్ నాగ్ జిల్లా పహాల్గంలో హిందు టూరిస్టులే టార్గెట్ గా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో.. దాదాపు.. 27 మంది టూరిస్టులు ఘటన స్థలంలోనే విగత జీవులుగా మారిపోయారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి సీరియస్ గా ఉంది. ఇదిలా ఉండగా.. ఈ ఘటనలో.. బైసరన్ ప్రాంతంలో విహరించేందుకు వచ్చిన హిందుటూరిస్టులు టార్గెట్ ఉగ్రమూకలు కాల్పులకు తెగబడ్డాయి. ఈ ఘటనలో ఇటీవల పెళ్లి అయి.. హనీమూన్ కు వచ్చిన జంట ఘటన పెను విషాదంగా మారింది. భార్య కళ్ల ముందే భర్తను పాయింట్ బ్లాంక్ లో కాల్చిచంపారని...మహిళ వాపోయింది. తన మతం అడిగి మరీ ఈ దాడులకు పాల్పడినట్లుకూడా ఆమె చెప్పింది. హిందువులు, బొట్టు ఉన్నవాళ్లను టార్గెట్ గా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులు జరిపారని పహాల్గంలోని బాధితులు బలగాలకు వెల్లడించాయి. అడవి ప్రాంతం నుంచి ఒక్కసారిగా ఉగ్రవాదులు బైసరన్ ప్రాంతానికి వచ్చి ఇష్టమున్నట్లు కాల్పులకు తెగబడ్డారు. అప్పటి వరకు ఆనందంగా..కేరింతలతో ఉన్న ప్రదేశమంతా రక్త పాతంతో, శవాల దిబ్బగా మారింది . ఈ ఘటనను జమ్ము సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. అదే విధంగా ప్రధాని మోదీ ఘటనపై ఆరాతీశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హుటా హుటీన శ్రీనగర్ కు బయలుదేరారు. గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన మరోసారి దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈఘటనకు చెందిన వీడియోలు వైరల్గా మారాయి.



# ఏసీబీ వలలో విద్యుత్ శాఖ ఏఈ



**వనపర్తి ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** ఉమ్మడి పాలమూరు జిల్లాలో మరో అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే.. ఖిల్లా గణపురం మండల విద్యుత్ శాఖ ఏఈ గా పనిచేస్తున్న కొండయ్య ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలోని తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ కు విద్యుత్ కనెక్షన్ ఇప్పించేందుకురూ. 40 వేల రూపాయలు కాంట్రాక్టర్ ను డిమాండు చేసినట్లు సమాచారం . కంపెనీకి సంబంధించి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్ విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు మరో రూ,10 వేలు ఇవ్వాలి అని ఏఈ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులకు సంబంధిత కాంట్రాక్టర్ సమాచారం ఇచ్చాడు. వనపర్తి డి ఈ కార్యాలయంలో బుధవారం లంచం తీసుకుంటూ ఉండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు చేసి అతడి నుండి డబ్బులు స్వాధీన పరచుకొని.. వేలిముద్రలు తీసుకున్నారు. ఈ మేరకు కొండయ్య పై కేసు నమోదు చేసి సంబంధిత అవినీతి నిరోధక శాఖ అధికారులు హైదరాబాద్ నాంపల్లి కోర్టులో ప్రవేశ పెట్టేందుకు తీసుకువెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత జరిగిన ఈ సంఘటన ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది.

# ఉగ్రవాదాన్ని నిరోధించాలి

**చంద్రమౌళి భౌతికకాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి**

**గాజువాక /విశాఖపట్నం ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** ఉగ్రవాదాన్ని నిరోధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్ర దాడిలో విశాఖలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని బుధవారం రాత్రి విశాఖ ఎయిర్‌పోర్టుకు తీసుకొచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. చంద్రమౌళి భౌతికకాయం వద్ద పూలు జల్లి, జాతీయ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చంద్ర బాబు మాట్లాడుతూ కాశ్మీర్‌లో జరిగిన కాల్పుల్లో రాష్ట్రానికి చెందిన ఇద్దరు మృతి చెందారని తెలిపారు. వారిలో విశాఖకు చెందిన చంద్రమౌళి ఒకరిని చెప్పారు. పథకం ప్రకారమే ఉగ్రవాదులు ఈ దాడికి దిగారన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. బాధిత కుటుంబాలు నిలదొక్కుకోవడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో వ్యవహరించి భద్రతను పెంచుతామన్నారు. రాష్ట్రంలో సముద్రతీరం ఎక్కువగా ఉన్నందున మరింత భద్రత అవసరమని తెలిపారు. కాశ్మీర్ సుందర ప్రదేశమని, దాన్ని దెబ్బతీయడానికే ఉగ్రవాదులు ఈ కుట్ర చేశారని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాల్సిన అవసరముందని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, ఎమ్మెల్యేలు గణబాబు, పంచకర్ల రమేష్‌బాబు, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.



# చందనవెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగాలకు రక్త పరీక్ష

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం అన్ని రోగాలకు రక్త పరీక్షల ద్వారా పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తున్నట్లు చందన వెల్లి, దాని మారుమూల గ్రామాల ప్రజలు ఆవేధనవ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ ప్రణీత్ రావడంతో నిరుపేద ప్రజలకు, రక్త పరీక్షల నిర్ధారణ అనంతరం, ప్రభుత్వం సరఫరా చేసే మందులు, వారి రోగ నిమిత్తం, ఇస్తున్నట్లు చందన వెల్లి, దాని మారుమూల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, గతంలో ఏదైనా రోగం వస్తే, చేవెళ్ల ఆసుపత్రికి వెళ్లాలని సూచించేవారు, అదేవిధంగా డాక్టర్ మహేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లాలని సిబ్బంది చెప్పడంతో అనేక ఇబ్బందులు పడే వారమని ప్రస్తుతం చందన్వెల్లి, డాక్టర్ ప్రణీత్ విధులు నిర్వహిస్తున్నప్పటికీ చిన్న పెద్ద తేడా లేకుండా సకాల వైద్యం అందిస్తున్నట్లు రోగులు పేర్కొంటున్నారు, ముఖ్యంగా ఏఎన్ఎంలు, వారి యొక్క డ్యూటీ స్థలాలు ఎక్కడ ఉన్నాయో, అక్కడనే డ్యూటీ చేయాల్సిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందని పేర్కొన్నారు, ముఖ్యంగా ఆశా వర్కర్లకు, వారానికి ఒకసారి క్లాసులు తీసుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు మందులు పంపిణీ చేయాలని వారికి సూచనలు ఇస్తున్నారు, అదే విధంగా ఏఎన్ఎం కూడా ఎప్పటికప్పుడు తమ డ్యూటీలు జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు, ఉద్యోగస్తులు, విధులు సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి సమస్యలు ఉండవని, క్రింది స్థాయి ఉద్యోగస్తుల నుండి, అందరూ కలిసికట్టుగా ఉద్యోగాలు చేయాలని, అదేవిధంగా చందనవెల్లి, దాని మారుమూల గ్రామాల్లోకి వెళ్లి చిన్నపిల్లలకు నెల, రెండు, నెలలు ఇంజక్షన్లు తప్పకుండా ఇవ్వాలని ఆయన కోరారు, డ్యూటీలో ఉన్నప్పుడు, చిన్న పెద్ద, భేదం లేకుండా సక్రమంగా తమ విధులు నిర్వహించుకోవాలని ఆయనపేర్కొన్నారు, ప్రస్తుతం తమ హాయంలో ఎటువంటి రిమార్కులు, రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, చందన్ వెల్లి, దాని మారో దాన్ని మారుమూల గ్రామాలేఈ కాకుండా, చందన వెల్లి చుట్టూ ఉన్న కంపెనీలో పనిచేస్తున్న మనుషులకు ఎప్పుడు ఏం జరుగుతుందో తాము వారికి చికిత్స చేయాల్సిన బాధ్యత చందనబెల్లి ఆసుపత్రి సిబ్బందిపై ఉందని ఆయన కొరియారు,, ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులు ఆస్పత్రి సమయానికి, వచ్చి నిరుపేదలకు చికిత్స చేసి పేద, అట్టడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు సేవలు చేయడమే ఉద్యోగుల బాధ్యత, అని ఆయన పేర్కొన్నారు,

## ఆంధ్ర ప్రదేశ్ నుంచి రాజ్యసభకు

# మందకృష్ణ మాదిగ..?



**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** ఆంధ్ర ప్రదేశ్ లో విజయ సాయి రెడ్డి ఖాళీ చేసిన రాజ్యసీటు ఎవరికి ఇవ్వాలనే దానిపై కూటమి నేతల మధ్య తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తాజాగా ఈ సీటును తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్.. ఐపీఎస్ సింగం అన్నామలైకు ఇవ్వబోతున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు ఈ సీటును ఎమ్మార్పీస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు ఇవ్వనున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఖాళీ అయిన రాజ్యసభ సీటు ఎవరికి దక్కుతుందన్న విషయంపై పెద్ద చర్చే నడుస్తోంది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో, ఏపీ సీఎం చంద్రబాబు నిన్న ఢిల్లీ పర్యటనలో ఈ విషయమై చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆ సీటును తమకు ఇవ్వాలని బీజేపీ కోరినట్టు సమాచారం. ఆ స్థానం నుంచి తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు సింగం మాజీ ఐపీఎస్ అన్నామలై కు ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇలా వుండగా నిన్న ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అటు అమిత్ షాతో, ఇటు చంద్రబాబుతో సమావేశం కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయిన నేపథ్యంలో మంద కృష్ణ మాదిగకు ఆ స్థానం దక్కనుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పుడు జరగబోయే రాజ్యసభ స్థానం ఎన్నికకు బిజెపి నుంచి తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై, మంద కృష్ణమాదిగ పేర్లు పరిశీలనలో వున్నట్టు ఉహాగానాలు ఊపందుకున్నాయి. రీసెంట్ గా మందకృష్ణ మాదిగను కేంద్రం గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా పద్మ శ్రీ అవార్డుతో గౌరవించిన సంగతి తెలిసిందే కదా. ఈ నేపథ్యంలో ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ సీటు ఈయనకే దక్కే అవకాశం ఎక్కువగా ఉంది.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
24.04.2025
గురువారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




# సింధు జలాల ఒప్పందం నిలిపివేత

- పాక్‌పౌరులు 48గంటల్లోగా దేశాన్ని వీడాలి
- అత్తారి చెక్‌పోస్టు మూసివేస్తాం
- పహల్గాం దాడి నేపథ్యంలో భారత్ సంచలన నిర్ణయాలు
- ప్రధాని నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

పహల్గాం దాడి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన భద్రతా కేబినెట్ భేటీ (సిసిఎస్) బుధవారం సమావేశమై భద్రతా పరిస్థితులను సమీక్షించింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ ఉన్నత స్థాయి సమావేశానికి హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ మంత్రి జై శంకర్ ప్రభృతులు హాజరయ్యారు. దాడి అనంతరం నెలకొన్న పరిస్థితులు, ఇతర పరిణామాలను సుదీర్ఘంగా ప్రధాని వారితో చర్చించారు. అనంతరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. అలాగే అత్తారి చెక్‌పోస్టును కూడా వెంటనే మూసివేయాలని నిర్ణయించారు. పాక్ జాతీయులెవరూ కూడా భారత్‌లో పర్యటించడానికి అనుమతించరాదని, భారత్‌లోని పాక్ జాతీయులు 48గంటల్లోగా దేశం వీడి వెళ్లాలని పేర్కొంది. అలాగే పాకిస్తాన్ హై కమిషన్‌లోని వైమానిక, నావికాదళ, ఆర్మీ సలహాదారులను అవాంఛనీయ వ్యక్తులుగా ప్రకటించింది. ఇస్లామాబాద్‌లోని భారత హై కమిషన్ కార్యాలయం నుండి త్రివిధ దళాలకు చెందిన ముగ్గురు సలహాదారులను, ఐదుగురు సపోర్ట్ సిబ్బందిని ఉపసంహరించుకుంది. ఎంబసీల్లోని సపోర్ట్ సిబ్బందిని 30కి తగ్గించనుంది. ప్రస్తుతం ఈ సంఖ్య 55గా వుంది. ఇది మే 1నుండి అమల్లోకి వస్తుంది. కీలకమైన ప్రాంతాలు సహా అన్ని చోట్లా అప్రమత్తత పాటించాల్సిందిగా బలగాలను ఆదేశించింది. ఈ ఉగ్ర దాడికి బాధ్యులైన వారిని తక్షణమే పట్టుకుని, శిక్షించాలని, దీని వెనుక సూత్రధారులను కూడా అదుపులోకి తీసుకోవాలని తీర్మానించింది. అన్ని బలగాలు అప్రమత్తంగా వుండాలని ఆదేశించింది. అనంతరం సిసిఎస్ సమావేశం నిర్ణయాలను విదేశాంగ శాఖ వర్గాలు మీడియాకు తెలిపాయి. కేంద్ర పాలిత ప్రాంతంలో విజయవంతంగా ఎన్నికలను నిర్వహించిన నేపథ్యంలో ఈ దాడి జరిగిందని విదేశాంగ కార్యదర్శి వ్యాఖ్యానించారు. అంతకుముందు దాడి వార్త తెలియగానే ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనను కుదించుకుని వచ్చిన వెంటనే విమానాశ్రయంలోనే సమావేశమై భద్రతా పరిస్థితులను సమీక్షించారు. ఈ సమావేశానికి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా హాజరయ్యారు. పహల్గాంలో దాడి గురించి వారు ప్రధానికి వివరించారు. మరోవైపు హోం మంత్రి అమిత్ షా మంగళవారం సాయంత్రమే శ్రీనగర్ చేరుకొని అక్కడ భద్రతా చర్యలను సమీక్షిస్తున్నారు.

# అఘోరి వైద్యపరీక్షలు పూర్తి.. తేల్చి చెప్పిన వైద్యులు..
# చంచల్‌గూడ జైలుకు తరలింపు

- మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్
- పూజల పేరుతో మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- అఘోరీని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**శంకర్ పల్లి ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**మహిళా సినీ నిర్మాతను మోసగించిన కేసులో అఘోరీని మోకిల పోలీసులు అరెస్ట్ చేశారు. అఘోరీ తో పాటు అతని భార్య శ్రీ వర్షిణితో కారులో హరిద్వార్ వెళుతుండగా మోకిలా పోలీసులు పక్కా ప్రణాళికతో ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ బార్డర్ లో మంగళవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని బుధవారం నార్సింగి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు.

**నార్సింగ్ లో రెండు గంటల పాటు విచారణ**

అఘోరీ ని నార్సింగ్ పోలీస్ స్టేషన్ లో ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రెండు గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం పోలీసులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

**కోర్టులో రిమాండ్**

చేవెళ్ల ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు చేవెళ్ల కోర్టు లో న్యాయమూర్తి ఎదుట అఘోరీని హాజరుపరిచారు. న్యాయమూర్తి అగోరిని 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో పోలీసులు సంగారెడ్డి జిల్లా కంది సబ్ జైలుకు తరలించారు.

**అఘోరి ఆడనా.. మగనా..**

కంది జైలు అధికారులు అఘోరిని ఏ బారక్ లో ఉంచాలో నిర్ధారించుకోక తిరిగి చేవెళ్ల కు తరలించారు.చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి లింగ నిర్ధారణ పరీక్షలు చేయించారు. వైద్యుల పరీక్షలో అఘోరి ట్రాన్స్ జెండర్ అని తేలడంతో తిరిగి పోలీసులు కోర్టు సూచన మేరకు నగరంలోని చంచల్గూడా జైలు కు తరలించినట్లు సమాచారం. అఘోరీ భార్య చేయవలసిన తల్లిదండ్రులతో వెళ్లేందుకు నిరాకరించడంతో పోలీసులు నగరంలోని హైదర్ షాక్ హోటల్ లోని కస్తూర్బా గాంధీ హోం కు తరలించినట్లు సమాచారం.

**అఘోరీ వద్దే ఉంటా..**

అల్లూరి శ్రీనివాస్ కు కోర్టు రిమాండ్ విధించడంతో.. వర్షిణిని తాత్కాలికంగా శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఉంచారు. అయితే, తనను కూడా శ్రీనివాస్ వద్దకే పంపాలని శ్రీవర్షణి గొడవ చేస్తోంది. నానా హంగామా చేస్తుంది. అఘోరీ శ్రీనివాస్ తనకు వారం రోజుల్లో బయటకు వస్తా అని చెప్పినట్టు చెబుతోంది. తనను కూడా లేడీస్ జైల్లో



ఉంచాలని వీరంగం సృష్టించింది. బీటెక్ కూడా కంప్లీట్ చేయించాలని.. ఆ బాధ్యత పోలీసులే తీసుకోవాలని వర్షిణి డిమాండ్ చేస్తోంది. అలా కుదరదు అంటున్న పోలీసులతో ఆమె వాగ్వాదానికి దిగుతోంది. అరుపులు, తిట్లు, ఏడుపులతో పోలీస్ స్టేషన్లో రచ్చ రచ్చ చేస్తోంది

**వర్షిణి మానసిక పరిస్థితి బాగోలేదు..**

వర్షిణి మానసిక ఆరోగ్యంపై ఏమాత్రం బాగోలేదని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొన్నాళ్లు రీ హాబిలిటేషన్ సెంటర్లో ఉంచి చికిత్స చేయించాలని పోలీస్ అధికారులు భావిస్తున్నారు. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు వర్షిణి కోసం ఆమె తల్లిదండ్రులు శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. తమతో ఇంటికి వచ్చేయాలని కూతురు వర్షిణిని వేడుకున్నారు.

**పీఎస్ లో వర్షిణి నానా హంగామా..**


అయితే, పేరెంట్స్తో వెళ్లేందుకు వర్షిణి ఇష్టం పడడం లేదు. అఘోర్ శ్రీనివాస్ తోనే ఉంటానని హంగామా చేస్తుంది. అవసరమైతే తన అత్తారింటికి వెళ్తానంటూ అరుస్తోంది. తల్లిదండ్రులతో ఉండేందుకు అసలు ఇష్టం చూపట్లేదు. తమ కూతురుని తమతో పంపించాలని పోలీసులను వేడుకుంటున్నారు ఆ తల్లిదండ్రులు. మంగళగిరి తీసుకెళ్తామని.. కావాలంటే అక్కడే రీ హాబిలిటేషన్ సెంటర్లో చేర్పిస్తామని వర్షణి పేరెంట్స్ చెబుతున్నారు. అయితే, వర్షిణిని మానసిక ఆరోగ్యం ఏమాత్రం బాగోలేదని.. పేరెంట్స్ తో పంపించలేమని పోలీసులు చెప్పారు.


# పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం...

**డీఈవో శ్రీనివాస్ రెడ్డి**

**కొండపాక ప్రజాస్వరం:**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని దుద్దెడ జడ్పీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా మారేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలి అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వంతంగా విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే, కరోనా తరువాత పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలవుతున్నారని, తల్లిదండ్రులు ఇంట్లో ఫోన్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్రతి నెల పేరెంట్ మీటింగ్‌కు తల్లిదండ్రుల హాజరు తప్పనిసరి అని సూచించారు.కార్యక్రమంలో ఉత్తీర్ణత పొందిన 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు.డయాస్ సుందరీకరణకు రూ.2 లక్షలు విరాళంగా ఇచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎం. కిరణ్మయిని శాలువాతో సన్మానించారు.విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, స్మార్ట్‌ఫోన్ వాడకం,వృద్ధుల ప్రాముఖ్యతపై నాటకాలూ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సీఎంఓ రంగనాథ స్వామి,ప్రధానోపాధ్యాయులు లక్ష్మి,టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి,అమ్మ ఆదర్శ పాఠశాల చెర్మన్ దీప,ఉపాధ్యాయులు యాదగిరి,రజిని, పాల్గొన్నారు.





# అక్రమ హోర్డింగ్స్ పై హైడ్రా చర్యలు

**దుండిగల్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**అనుమతి లేకుండా నిర్మించిన హోర్డింగ్స్ ను తొలగించేందుకు హైడ్రా అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీలో అనుమతి లేకుండా నిర్మించిన భారీ హోర్డింగ్స్ ను బాహుబలి లాంటి క్రేన్ తో హైడ్రా అధికారులు తొలగించారు. కొంపల్లి మున్సిపాలిటీలో నాలుగు అనుమతి లేని భారీ హోర్డింగ్స్ ను గుర్తించిన హైడ్రా అధికారులు దూలపల్లిలో ఇప్పటికే ఒకటి కూల్చివేయగా బుధవారం కొంపల్లిలోని పాలం మెడోస్ దగ్గర ఒకటి, దూలపల్లి స్టేట్ బ్యాంక్ ఎదురుగా నిర్మించిన మరో భారీ హోర్డింగ్స్ గ్యాస్ కట్టర్స్, భారీ క్రేన్ సహాయంతో తొలగించారు. దూలపల్లి ప్రధాన రహదారితో పాటు, పాలం మెడోస్ ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు కావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు.



# పహల్గామ్ ఉగ్రదాడిపై అమిత్‌షాతో మాట్లాడిన రాహుల్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):** మంగళవారం మధ్యాహ్నం జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ వ్యాలీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 28 మంది మృతి చెందారు. పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దాడికి సంబంధించి తాజా పరిస్థితిని తెలిసుకునేందుకు లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడారు. అలాగే జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతోపాటు, జమ్మూకాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమటీ అధ్యక్షుడు తారిఖ్ కర్రాతో కూడా రాహుల్ మాట్లాడారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు



**ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షా లపై రైతులకు అవగాహన కల్పించాలి**

**కౌడిపల్లిఏప్రిల్ 23(ప్రజాస్వరం):** మండలపరిధిలోని మహమ్మద్ నగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ రైతులు కొనుగోలు కేంద్రాల్లో పరిశుభ్రమైన ధాన్యాన్ని అందించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం కౌడిపల్లి మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలని రైతులు ధాన్యాన్ని పరిశుభ్రంగా చేసి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.





# నేటి నుంచి పాఠశాలలకు సమ్మర్ హాలీడేస్

**హైదరాబాద్ ఏప్రిల్ 23(ప్రజాస్వరం):**

రాష్ట్రంలోని పాఠశాలలకు రేపటి నుంచి నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈనెల 24 నుంచి జూన్ 11 వరకూ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఇతర గురుకులాలు మూతపడనున్నాయి. జూన్ 12న 2025-26 కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నది. కాగా, 2024-25 అకాడమిక్ ఇయర్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా బడుల్లో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించి, స్టూడెంట్లకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. కాగా,

# పని ప్రదేశాల్లో మహిళలను వేధిస్తే కేసులు





**ప్రజాస్వరం, ఏప్రిల్ 23, (సిద్దిపేట అర్బన్):** పని చేసే చోట మహిళలను ఎవరైనా అవమానపరిచిన మానసికంగా హింసించిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది అన్నారు. బుధవారం దేశాయి బీడీ కంపెనీ కార్మికులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్ చేస్తే వారిని నమ్మవద్దని తెలిపారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో మా సిబ్బంది ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని, చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని ఉద్యోగాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సమయం విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృథా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి రక్తంలో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన షీటీమ్ సిబ్బందికి సమాచారం అందించాలని లేదంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే మౌనంగా ఉండి భరించవద్దని తెలిపారు. ప్రతి సమస్యకు తప్పకుండా పరిష్కారం దొరుకుతుందన్నారు. అవగాహన కల్పించిన వారిలో సిద్దిపేట్ షీటిమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, బీడీ కంపెనీ మేనేజర్ దీపక్ పాటిల్, మరియు మహిళా బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# రైతులు రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు

**సిఐ లతీఫ్**

**కొండపాక ప్రజాస్వరం:**

రోడ్లపై ధాన్యాన్ని ఎండబెట్టడం వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు తోగుట సర్కిల్ ఇన్స్పెక్టర్ లతీఫ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.రాత్రి సమయంలో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రోడ్లపై ఉన్న ధాన్యం గమనించక ప్రమాదాలకు గురవుతున్నట్లు చెప్పారు.ఇప్పటికే కొన్ని దుర్ఘటనలు చోటుచేసుకుని ప్రాణనష్టాలు సంభవించాయని ఆయన తెలిపారు.ధాన్యం ఎండబెట్టే అవసరం ఉన్నవారు ఇంటి ఆవరణలు, బావుల పక్కన ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యం పోసి, నల్ల కవర్ కప్పి, చుట్టూ రాళ్లు



పెట్టడం వల్ల అది స్పష్టంగా కనిపించక ప్రమాదాలకు దారితీస్తోందన్నారు.అమాయక ప్రజల ప్రాణాలకు హాని కలిగించేలా నిర్లక్ష్యంగా వ్యవహరించకండి అని ప్రజలకు సూచించారు.



## ఈసారి ఏఐ చిత్రాలకూ
# ఆస్కార్..!

సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది. ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటుందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. ఇందులో 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీపడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.


## గద్దర్ అవార్డులకు
# డేట్ ఫిక్స్!


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవ తేదీ ఖరారైంది. ఈ వేడుకను జూన్ 14వ తేదీన హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు ప్రకటించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన అవార్డుల కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. దాదాపు 14 సంవత్సరాల విరామం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ చలనచిత్ర పురస్కారాలను అందిస్తోందని దిల్ రాజు చెప్పారు. ఈ అవార్డులకు సినీ పరిశ్రమ నుంచి అపూర్వ స్పందన లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా అవార్డులకు రాని రీతిలో స్పందన వచ్చిందని, అన్ని కేటగిరీల్లో కలిపి మొత్తం 1,248 నామినేషన్లు అందినట్లు తెలిపారు. తెలుగు సినిమాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా అవార్డుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



### ప్రాణ భయం..!
### వేరే దేశంలో ఇల్లు కొన్న
# 'దేవర' విలన్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ కు మంచి ఫాలోయింగ్ ఉంది. పాన్ ఇండియా సినిమాల్లో విలన్ గా చేస్తూ సౌత్ ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. గతంలో ఆయన ఇంట్లో ఓ దుండగుడు దాడి చేయడంతో దేశ వ్యాప్తంగా సైఫ్ గురించే చర్చ జరిగింది. ఆ దాడిలో సైఫ్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో సైఫ్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఆయన ఖతర్ దేశంలో పెద్ద ఇల్లు కొనేశాడు. ఈ విషయాన్ని ఆయనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. 'ఖతర్ దేశంలో నా ఇల్లు హాలిడే హోమ్. ఇక్కడి నుంచి చాలా త్వరగా వెళ్లిపోవచ్చు. పైగా అక్కడ సేఫ్టీ ఎక్కువ. చాలా అందమైన దేశం. అక్కడ ఉంటే చాలా పీస్ ఫుల్ గా అనిపిస్తుంది' అంటూ తెలిపాడు. "మొన్న ఓ మూవీ షూటింగ్ కోసం వెళ్లినప్పుడు అక్కడ పరిసరాలను చూస్తే చాలా బాగుంది. వెంటనే ఇల్లు కొనేయాలి అనిపించింది. అక్కడ డిస్టర్‌బెన్స్ పెద్దగా ఉండదు. చాలా ప్రశాంతంగా అనిపిస్తోంది. నా ఫ్యామిలీని కూడా త్వరలో అక్కడికే షిఫ్ట్ చేసేస్తా. ఇప్పటి వరకు నాకు బయటి దేశాల్లో పెద్దగా ఇళ్లు లేవు. ఇప్పుడే ఖతర్ లో తీసుకున్నా. మనకు నచ్చినట్టు బతకడంలో తప్పులేదు. కాబట్టి అక్కడ ఇల్లు కొనేశాను' అంటూ సైఫ్ అలీఖాన్ తెలిపాడు.





### వెండితెరపైకి అమీర్
# 'మహాభారతం'

ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పుడు ఇతిహాసాల పరంపర కొనసాగుతోంది. భాషతో సంబంధం లేకుండా అందరూ ఆ కథల వెంటే పడుతున్నారు. పురాణ పాత్రలకు కావాల్సినంత ఎలివేషన్, డ్రామా, హీరోయిజం ఉండటంతో వాటిపై సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా రామాయణ, మహాభారతాలు స్ఫూర్తితో సినిమాలు చేసేందుకు చాలా మంది మేకర్స్, స్టార్ హీరోలు రెడీ అవుతున్నారు. ఈ ఇతిహాసాలతో గతంలో చాలా సినిమాలు వచ్చి బ్లాక్ బస్టర్స్ గా నిలిచాయి. అయితే ఇప్పటి సినీ తారలు సైతం ఆ దిశగా అడుగులు వేస్తుండటం ఆసక్తిరేపుతోంది. రామాయణ, మహా భారతాలను ఎన్ని విధాలుగా తెరకెక్కించినా ప్రేక్షకులు ఆదరిస్తూనే ఉన్నారు. ఇప్పటికే ప్రభాస్ ఆదిపురుష్ వచ్చేసింది. అది బాక్సాఫీస్ బరిలో నిరాశ పరిచినా... మేకర్స్ మాత్రం తమ ప్రయత్నాలను విరమించుకోవడం లేదు. ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణం తెరకెక్కుతోంది. రణబీర్ కపూర్, సాయిపల్లవి కాంబోలో నితిష్ తివారీ ఈ సినిమా తెరకెక్కిస్తున్నాడు. అయితే ఇప్పుడు మహాభారతాన్ని సినిమాగా తీయడం కోసం ఇద్దరు లెజెండ్స్ కాచుకుని కూర్చున్నారు. ఒకరు దర్శకధీరుడు రాజమౌళి కాగా, మరొకరు బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్. మహాభారతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని రాజమౌళి చెప్పినా... ఆయన ఆ వైపు అడుగులు వేయలేదు. అయితే జక్కన్న కన్నా ముందు అమీర్ ఖాన్ రంగంలో దిగడం చర్చనీయాంశంగా మారింది. మహాభారతాన్ని వెండితెరపై ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇటీవల ఆమీర్ ఖాన్ తెలిపాడు. భారతీయ ఇతిహాసానికి ప్రాణం పోయాలనుకోవడంతో పాటు ఇప్పటి జనరేషన్ కు మహాభారతంను ఇవ్వడం తన డ్రీమ్ అనేశాడు. ఈ ఏడాది ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. అయితే స్క్రిప్ట్ రాయడానికి టైం పడుతుందని.. పైగా అన్ని క్యారెక్టర్లను ఒకే సినిమాలో చూపించలేం కాబట్టి... సీరిస్ గా దీన్ని తెరపైకి తీసుకొస్తానని అన్నారు. మొత్తానికి మహాభారతం ప్రొడ్యూస్ చేసేందుకు ఆమిర్ రెడీ అవ్వడం సెన్సేషన్ గా మారింది. ఇక ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందో చూడాలి.



# అంత నీచమైన ఆలోచన నాకు లేదమ్మా..?

సింగర్ ప్రవస్తి చేసిన సంచలన ఆరోపణల పై గాయని సునీత స్పందించారు. ప్రవస్తి వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అన్ని విషయాలు తనకు ఆపాదించుకుని ఆమె ఫీలవుతోందని పేర్కొన్నారు. పాడుతా తీయగా సింగింగ్ షో సమయంలో తనను మెంటల్‌గా హింసించారని, బాడీ షేమింగ్ చేశారని ప్రవస్తి ఆరోపించింది. సునీతతో పాటు కీరవాణి, లిరిసిస్ట్ చంద్రబోస్‌పై కూడా విమర్శలు చేసింది. ఈ నేపథ్యంలోనే సింగర్ సునీత ఈ అంశంపై మాట్లాడారు. ఈ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "వ్యక్తిత్వం అనేది ఇలాంటి రూమర్స్‌పై నిర్మించబడలేదు.. అంతేకాదు వాటి వల్ల మన ఖ్యాతి కూడా దెబ్బతినదు.. ఊహాగానాల కంటే నిజం గెలుస్తుందని మేము నమ్మకంగా ఉన్నాం" అని సునీత పోస్ట్ చేసింది. "సింగర్ ప్రవస్తి.. రకరకాల ఛానెల్స్‌లో రకరకాలుగా వార్తలు ప్రచురించారు. ఆ అమ్మాయి చాలా యూట్యూబ్ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చింది. తాను మొత్తానికి ఎక్స్‌పోజ్ చేసే ప్రయత్నం చేసింది. ఛానెల్స్ వాడిన భాష.. తాను ఎక్స్‌పోజ్ చేయాలని చేసింది కాబట్టే ఆ పదం వాడాల్సి వస్తోంది. డైరెక్ట్‌గా సునీత అని నా పేరు చెప్పినందువల్లే రియాక్ట్ అవుతున్నా. సింగర్ ప్రవస్తి.. నిన్ను అందరిలాగే నేను ఒళ్లో కూర్చోబెట్టుకుని ముద్దు చేశానమ్మా. నీకు 19 ఏళ్లు కదా.. ఇప్పుడు నిన్ను ఒళ్లో కూర్చోబెట్టుకుని ముద్దు చేస్తే బాగుండదు కదా? చిన్నప్పుడు చాలా బాగా పాడావ్ అనేకంటే.. చాలా ముద్దుగా పాడావ్? అనేవాళ్లం నీకు గుర్తుందో లేదో? ..చిన్నప్పుడు పాడినట్టే 19 ఏళ్ల వయసులో కూడా పాడి ఉంటే సంతోషించే మొదటి వ్యక్తిని నేనే అవుతాను. ఎందుకంటే మా ప్రవస్తి, మా ప్రణీత, మా గాయత్రి అని మీ పేర్లు ఎక్కువగా చెప్పుకుని మురిసిపోయే పిచ్చివాళ్లం మేము" అని అన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999